షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 10 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## భారత పరిశ్రమలకు రతన్ టాటా
# ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తారు

- యువతకు రతన్ ప్రేరణగా నిలిచారు : ప్రధాని నరేంద్ర మోదీ..
- భారతీయ సంప్రదాయాలను ఎందరికో పరిచయం చేశారు
- రతన్ నాయకత్వంలో టాటా గ్రూపు కొత్త తీరాలకు వెళ్లింది
- విశ్వాసం, గౌరవం, నమ్మకాన్ని ఆ సంస్థ పొందింది.



## 26 రోజుల పాటు ప్రజా విజయోత్సవాలు

- నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క
- ప్రజా విజయోత్సవాలపై భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం
- విధివిధానాల రూపకల్పనకు సమావేశం
- ప్రజా విజయోత్సవాలకు రోడ్ మ్యాప్ సిద్ధం చేసిన సబ్ కమిటీ



హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్న నేపథ్యంలో నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజా విజయోత్సవాల నిర్వహణపై భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ప్రజా విజయోత్సవాలు ఏ విధంగా జరపాలి? ఏ అంశాలపై ప్రచారం చేయాలి? అనే దానిపై విధివిధానాలను రూపొందించేందుకు సమావేశమయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా.. పెద్దఎత్తున ఉత్సవాలు నిర్వహించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా.. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు 26 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహించనున్నారు. - మిగతా3లో



## అగ్రరాజ్యాల సరసన భారత్ ఉండాలి

- దేశాల కంటే వేగంగా అభివృద్ధి భారతదేశ చెందుతోంది
- రష్యా అన్ని రంగాల్లో భారత్‌తో సంబంధాలను పటిష్టం చేసుకుంటోంది
- ఇరు దేశాల మధ్య సంబంధాలపై ఒకరికొకరు లోతైన బంధం ఉంది
- 1.5 బిలియన్ల జనాభాతో, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్
- ప్రాచీన సంస్కృతి, భవిష్యత్తు అభివృద్ధికి అపారమైన సామర్థ్యం
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

# బీజేపీని ఓడించండి

- మరాఠ ఓటర్లకు రేవంత్ పిలుపు
- దేశంలోని మహారాష్ట్రలో ఎక్కువ మంది రైతు ఆత్మహత్యలు జరిగాయి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని పూర్తిగా మరిచారు
- కేంద్రం తీసుకొచ్చిన నల్ల చట్టాలు వల్ల అదానీ, అంబానీలకు మేలు చేయాలని ప్రధాని మోదీ భావించారు
- మహారాష్ట్రకు రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌కు తరలించుకుపోయారు



ముంబై

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల మధ్య ప్రచారం వేడెక్కింది. ఒకరిపై మరొకరు మాటల యుద్ధం తీవ్రతరం చేశారు. లేటెస్ట్ గా ప్రధాని నరేంద్రమోదీ చేసిన వ్యాఖ్యలపై మరోసారి ఫైర్ అయ్యారు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి. మిమ్మల్ని మోసం చేసిన బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలంటూ మహారాష్ట్ర ఓటర్లకు పిలుపునిచ్చారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి ముంబై వెళ్లారు సీఎం రేవంత్‌రెడ్డి. పార్టీ ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. దేశంలోని మహారాష్ట్రలో ఎక్కువ మంది రైతు ఆత్మహత్యలు జరిగాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని పూర్తిగా మరిచారన్నారు.కేంద్రం తీసుకొచ్చిన నల్ల చట్టాలు వల్ల అదానీ, అంబానీలకు మేలు చేయాలని ప్రధాని మోదీ - మిగతా3లో

# మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క ఇక లేరు

షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో
రాము అల్లాడి హైదరాబాదు
నవంబరు 09



మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు సతీమణి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతి దేవి (70) వారం రోజుల క్రితం అనారోగ్య కారణాల వల్ల బెంగళూరు లోని నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో చేరారు చికిత్స పొందుతూ శు క్రవారం రాత్రి 8 గంటలకు తుదిశ్వాస విడిచారు ఎల్ ఎల్ బి చదివిన జ్యోతి దేవి మెట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు జ్యోతక్క గా సుపరిచితురాలు . భర్త సహకారం ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చిన జ్యోతక్క 1994 స్థానిక సంస్థల ఎన్నికల్లో మెట్ పల్లి మండలం మూడు బొమ్మలు మేడి పల్లి నుండి ఎంపిటిసి గా గెలుపొంది మెట్ పల్లి మండల అధ్యక్షులు గా ప్రజలకు సేవ చేశారు. మెట్ పల్లి బిజెపి ఎమ్మెల్యే గా ఉన్న చెన్నమనేని విద్యాసాగర్ రావు 1998 లో ఎంపీ గా గెలవడంతో మెట్ పల్లి అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు. ఎంపిపి గా ఉన్న జ్యోతక్క ఆ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బిజెపి అభ్యర్థి వెంకట రమణా రెడ్డి (దాము) పై గెలుపొందారు. సుమారు 17 నెలల పాటు మెట్ పల్లి ఎమ్మెల్యే గా ఇబ్రహీం పట్నం మల్లాపూర్ కథలా పూర్ మేడి పల్లి మండలాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు పాలనలో తనదైన శైలిలో నాయకులను కార్యకర్తలను ప్రజలను సమన్వయ పరిచారు. మెట్ పల్లి నియోజకవర్గం లో కాంగ్రెసు పార్టీ లేదు అన్న సందర్భంలో అన్ని మండలాల్లో నాయకులను కార్యకర్తలను తయారు చేసి కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి అవిశ్రాంతంగా కృషి చేశారు కాంగ్రెసు పార్టీ ఇప్పటికీ పటిష్టంగా ఉన్నదంటే అందుకు మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు సతీమణి మాజీ ఎమ్మెల్యే జ్యోతక్క ల కృషి ఎంతో ఉంది అని పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తెలియజేశారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పై పోరాటం చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పోరాడి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఎఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ దృష్టిలో పడడంతో ఆల్ ఇండియా మహిళా ఎమ్మెల్యేల నాయకురాలిగా హైకమాండ్ పెద్దలతో పరిచయాలు ఏర్పడ్డాయి జ్యోతక్క లేరనే వార్త ను మెట్ పల్లి నియోజకవర్గంలోని ఇబ్రహీం పట్నం మల్లాపూర్ కథలా పూర్ మేడి పల్లి మండలాల్లోని సీనియర్ నాయకులు కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు



## పితృస్వామ్యమే అడ్డుపడితే ఇందిరాగాంధీ ప్రధాని ఎలా కాగలిగారు?

- నిర్మలా సీతారామన్
- పితృస్వామ్యం అనేది వామపక్షాలు కనిపెట్టిన భావన అన్న కేంద్రమంత్రి
- అద్భుతమైన పదికట్టు పదాలకు మోసపోవద్దని సూచన
- పితృస్వామ్యం మీ కలలను సాధించకుండా నిలువరించలేదని వ్యాఖ్య

## మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రిలో
# డాక్టర్‌ల నిర్లక్ష్యానికి మహిళ ప్రాణం బలి

- కిడ్నీ స్టోన్స్ ఆపరేషన్ కోసం వచ్చిన 28 ఏళ్ల మహిళ కు చికిత్స అందించిన డాక్టర్లు
- రక్త స్రావం తో కోమాలోకి వెళ్లిన ఆమె మృతి
- మల్లారెడ్డి ఆస్పత్రిలో బంధువుల ఆందోళన
- ఆస్పత్రి ముందు ఆందోళన చేపడుతున్న మృతురాలు బంధువులు






షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 09 వైద్యుల నిర్లక్ష్యం ఓ మహిళ నిండు ప్రాణాలను బలి కొన్నది మృతురాలు బంధువులు, కుటుంబ సభ్యులు మల్లారెడ్డి ఆసుపత్రి ముందు ధర్నా చేపట్టారు. మెదక్ జిల్లాకు చెందిన మాధవి (28) మహిళ కుత్బుల్లాపూర్ ఐడిపిఎల్ లో భర్త ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటుందన్నారు. ఈమె కు కిడ్నీలో స్టోన్స్ ఆపరేషన్ కోసం సోమవారం కుత్బుల్లాపూర్ సూరారం లోని మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రికి వచ్చింది. నడుచుకుంటూ ఆస్పత్రికి వెళ్లి అడ్మిట్ అయిన ఆమె ఒకసారి గా తీవ్ర అనారోగ్యానికి గురైంది. ఆపరేషన్ సమయంలో వైద్యులు సరైన ట్రీట్ మెంట్ చేయకపోవడం వలన ఈ దుస్థితి ఏర్పడిందని రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులు ఆందోళన దిగారు. తమ పేషెంట్ మాధవి ని చూపించాలని అందరూ ఆందోళన చేపట్టడంతో సూరారం పోలీసుల సహాయంతో ఎట్టకేలకు ఆస్పత్రి వర్గాలు ఆమె కోమాలోకి వెళ్లిందని వెంటిలేటర్ పై ఉందని కుటుంబ సభ్యులకు చూపించారు. వారం రోజుల పాటు మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందిన మాధవి ఆమె శనివారం మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు మల్లారెడ్డి డౌన్ డౌన్ అంటూ ఆసుపత్రి ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టి ఆందోళనకు దిగారు. అనంతరం ఆసుపత్రిలో కి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించడంతో సూరారం పోలీసులు మల్లారెడ్డి ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది సహాయంతో పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఆసుపత్రి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు

# కుల గణనపై మీ వైఖరేంటి!

- కులగణనకు బీజేపీ అనుకూలమో కాదో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ చెప్పాలి
- దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తారో? లేదో చెప్పాలి
- సర్వే అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారు
- స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా?
- కులగణనపై మంత్రి పొన్నం ప్రభాకర్ షాకింగ్ కామెంట్స్

హైదరాబాద్

కులగణనకు బీజేపీ అనుకూలమా కాదా ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. ఇవాళ(శనివారం)గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.
స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును - మిగతా3లో



## వి హెచ్ పి భజరంగ్ దళ్
# ఆధ్వర్యంలో ఘనంగా గోపాష్టమి వేడుకలు

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 09:** గోపాష్టమి పర్వదినం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని వేంకటేశ్వర్ స్వామి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గోమాత పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహా కార్యదర్శి మల్యాల రవి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి గో సంస్కృతి యొక్క స్వరూపం వివిధ పండుగలలో గోవులను పూజించి స్మరించుకుంటారని హిందువులు గోమాత ను ముక్కోటి దేవతల నిలయం గా పూజిస్తారు గోపాష్టమి పవిత్రమైన రోజున శ్రీకృష్ణుడు మొదటి సారిగా చెప్పులు లేకుండా గోసంరక్షణ కు వెళ్ళాడు. తల్లి యశోద ఈ రోజున కృష్ణుని చేతికి సంకల్ప దారాన్ని కట్టి, కర్రలు మరియు నల్ల కమలం సమర్పించి, తన ప్రియమైన కృష్ణుడిని గోసంరక్షణ కోసం అడవికి పంపించడం జరిగిందన్నారు. ఆ రోజు నుండి కృష్ణుడిని గోపాల్ అని పిలుస్తారు. ఆ రోజు గోప అష్టమి తిథి అంటే కార్తీక శుక్ల పక్ష అష్టమి, ఈ తిథిని గోపాష్టమి అంటారన్నారు. గోవులో చాలా సానుకూల శక్తి ఉందని శాస్త్రీయ పరిశోధనలో తేలింది. గోవు వెనుక వెన్నెముకలో ఉండే సూర్య కేతు నాడి హానికరమైన రేడియేషన్ ను అడ్డుకోవడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతుందని తెలిపారు. ఈ సూర్య కేతువు నాడి సర్వ రోగాలను నశింపజేస్తుంది. సర్వ విష నాశకము.ఆవు పేడ న్యూక్లియర్ రేడియేషన్ ను నాశనం చేస్తుందన్నారు. ఆవు పేడ ఆల్ఫా బీటా గామా కిరణాలను గ్రహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సూర్య కేతువు నాడి సూర్య కిరణాలు నుండి వెలువడే శక్తిని గ్రహిస్తుంది. అది బంగారంగా ఉత్పత్తి అవుతుంది. ఆ బంగారం నేరుగా ఆవు పాలు మరియు మూత్రంలో చేరుతుందని వివరించారు. అందుకే ఆవు పాలు, మూత్రం లేత పసుపు రంగులో ఉంటాయి. ఈ పసుపు రంగు కెరోటిన్ మూలకం వల్ల వస్తుందని, ఇది క్యాన్సర్ ఇతర వ్యాధులను నివారిస్తుందని తెలిపారు. ఈ బంగారం ఆవు పేడ ద్వారా పొలాలకు వెళ్తుంది అందుకే 'గోమయే వసతే లక్ష్మీః' అంటారు. ఆవు పేడలో విటమిన్ బి-12 పుష్కలంగా ఉంటుంది. ఆవు పేడను కాల్చడం వల్ల క్రిములు దోమలు నశిస్తాయి ఆవు నెయ్యితో హవాన్ పై రష్యాలో శాస్త్రీయ ప్రయోగాలు జరిగాయి. ఒక తులం (10 గ్రాములు) ఆవు నెయ్యితో యజ్ఞం చేయడం ద్వారా ఒక టన్ను ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుంది గోవు ఆధారిత వ్యవసాయం (సేంద్రీయ వ్యవసాయం) - ఉపాధి యోగ్యమైనది, ఆర్థికంగా ఫలోపేతం చేసేది, ఆరోగ్యాన్ని ప్రోత్సహించేది మరియు పర్యావరణ పరిరక్షణి. ఒక గ్రాము దేశవాళి ఆవు పేడలో కనీసం 300 కోట్ల బ్యాక్టీరియా ఉంటుందని తెలిపారు. ఈ బాక్టీరియా పొలాల్లోని అనేక సూక్ష్మ క్రిములను చంపడం ద్వారా నేలను సారవంతం చేస్తుంది. భారతీయ ఆవు పేడతో తయారైన ఎరువు వ్యవసాయానికి అత్యంత అనుకూలమైన సాధనం,ఆవు మూత్రం కు గల క్యాన్సర్ ని నివారించే గుణాలు పై అమెరికా నుంచి భారత్ ఇప్పటి వరకు 6 పేటెంట్ లు పొందింది. అందరి సేవలో సమస్తమూ ఉపయోగపడే ఏకైక జంతువు గోవు. ఆవు పాలే కాకుండా మూత్రం, ఆవు పేడ, నెయ్యి, పెరుగు, మజ్జిగ, వెన్న మొదలైనవన్నీ చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు.కావున ప్రతి ఒక్కరు గో రక్షణ గో సేవ చేస్తూ మన సంస్కృతి ని మన మనుగడని కాపాడడం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ నర్సంపేట అధ్యక్షులు చొల్లేటి జగదీశ్వర్ కార్యదర్శి వేల్పుల శ్రీధర్ భజరంగ్ దళ్ కన్వీనర్ మేరుగు శోభన్ బలోపాసన ప్రముఖ్ ప్రేమ సప్తాహిక్ మిలన్ ప్రముఖ్ శివ గణేష్ పోతారాజ్ కుమారస్వామి సందీప్ సస్సంగ్ ప్రముఖ్ ఆడెపు వేణు ఆలయ అర్చకులు భజరంగ్ దళ్ కార్యకర్తలు గో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అంబిటస్ వరల్డ్ స్కూల్" లో
# ఘనంగా ప్రారంభమైన వార్షిక క్రీడోత్సవాలు

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 09:** బౌరంపేట్ లోని "అంబిటస్ వరల్డ్ స్కూల్" లో వార్షిక క్రీడోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పాఠశాల విద్యార్థుల కొరకు "అంబిలీవ్" పేరిట పలు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల మార్చి పాస్ట్ తో పాటు ప్రారంభ ఆహ్వాన నృత్యాలు పిరమిడ్లు చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను రంజింపజేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ పోటీల్లో పాఠశాల అంతర్గత విద్యార్థి విభాగాలైన ఆక్వా ఆస్ట్రా జియో పైరోల మధ్య సాకర్ బాస్కెట్ బాల్ త్రైక్వాండో క్రికెట్ స్కేటింగ్ టెన్నిస్ బ్యాడ్మింటన్ అథ్లెటిక్స్ స్విమ్మింగ్ లాంటి క్రీడలు నిర్వహించారు. ఈ ఆటలు పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన అంతర్జాతీయ బాస్కెట్ బాల్ సమాఖ్య కోచ్ సంతోష్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి తదనంతరం మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల యొక్క శారీరక ధారుఢ్యానికి మానసిక వికాసానికి మరియు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడుతాయని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులందరు వివిధ ఆటలలో విభాగాల్లో పాల్గొని క్రీడోత్సవాలలో ఉత్సాహాన్ని కనబరిచారు. ఈ పోటీల ముగింపు కార్యక్రమంలో విద్యా సంస్థల వైస్ చైర్మన్ పాండురంగాచారి అకాడమిక్ హెడ్ డాక్టర్ అనుభూతి శుక్లా అంబిటస్ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత హరిక్రిష్ణన్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవి మోటూరి పాల్గొని గెలుపొందిన విజేతలందరికి బహుమతులు మరియు ప్రోత్సాహక పత్రాలను అందజేసి అభినందించారు.






## మహిళా హత్య కేసులో
# నిందితుడు అరెస్ట్



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 09:** అక్రమ సంబంధం విషయం లో వీడియో లు బయట పెడుతానని బెదిరించి బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న మహిళను యువకుడు హత్య చేసి పరార్ అయ్యాడు. ఈ హత్య కేసులో దుండిగల్ పోలీసులను తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని అరెస్టు చేశారు. ఈ వివరాలను శనివారం దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి మీడియాతో వెల్లడించారు. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లంపేట లో సెప్టెంబరు 23 వ తేదీన శారద అనే మహిళ అపార్ట్మెంట్ లో చంపి ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాలతో నిందితుడు పరారయ్యాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న దుండిగల్ పోలీసులు దర్యాప్తు జరిపి సిసి ఫుటేజ్ ఆధారంగా నిందుతున్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నామని డిసిపి కోటిరెడ్డి వెల్లడించారు. 50 - 60 సిసి ఫుటేజ్ లు పరిశీలించి నిందితుడు ప్రవీణ్ ను అరెస్టు చేసినట్లు తెలిపిన మేడ్చల్ డి.సి.పి తెలిపారు. ఆదిలాబాద్ ఉట్నూర్ కు చెందిన నిందితుడు ప్రవీణ్ కు మృతురాలు శారద తో పది సంవత్సరాలుగా అక్రమ సంబంధం ఉందని మృతురాలు వారి ఇద్దరు కలిసి ఉన్న వీడియో లు ప్రవీణ్ భార్యకు పెడుతానని బ్లాక్ మెయిల్ ఎక్కువ చేయడం వలన పథకం ప్రకారం హత్య చేసాడని మీడియాతో డిసిపి తెలిపారు. హత్య నేరం తన పైన పడ కూడదని ఒంటి పైన నగలను దొంగలించి,సెల్ ఫోన్ ను తీసుకొని వెళ్ళిన నిందితుడు ప్రవీణ్ తప్పించుకొని తిరుగుతుండగా సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు జరిపి పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. హత్య నేరం కింద కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ తరలిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన దుండిగల్ సీఐ సతీష్ తో పాటు సిబ్బందిని డిసిపి అభినందించారు.

## సర్వే తో బడుగు
# బలహీనులకు న్యాయం జరుగుతుంది

మరిపెడ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాషీ పంగు రవికాంత్



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి నవంబరు 09:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే తో రాష్ట్రంలోని సకల జనులకు మేలు జరుగుతుందని మరిపెడ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవికాంత్ అన్నారు. జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అఫ్సర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు బంక ప్రమోద్ లతో కలసి సర్వే పరిశీలన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలని తద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుతుందన్నారు. ఎన్యుమరేటర్లు వచ్చిన సమయంలో వారికి పూర్తిగా సహకరించి వివరాలు తెలపాలన్నారు. ఒకే రాష్ట్రం ఒకే కార్డు సమగ్ర వివరాలు అదే కార్డులో పొందుపరచబడి ఉంటాయని తద్వారా నిజమైన అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. రాష్ట్రంలో సమసమాజ స్థాపన పేద బడుగు బలహీన వర్గాల్లో ఆర్థిక స్వావలంబన తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో డోర్నకల్ ప్రజా నేత, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గౌరవ డాక్టర్ జాటోతు రామ చంద్రనాయక్ ఆధ్వర్యంలో మరిపెడ పట్టణంలో ప్రజా హిత కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 09:** వనపర్తి జిల్లా మదనా పురం మండలం కొన్నూర్ పెద్ద తండా కు చెందిన బోటియా నాయక్ భార్య సత్తెమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. పేదరికంతో ఇబ్బంది పడుతున్న వారి కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలందరూ కలిసి వారికి తోచిన విధంగా ప్రతి ఒక్కరు ఆర్థిక సాయం చేశారు.నిరుపేద మృతురాలి కుటుంబానికి గ్రామ ప్రజలు చేసిన ఆర్థిక సాయం మొత్తం 20,000 ఇరవై వేల రూపాయలు కుటుంబానికి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అందజేశారు.మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి గ్రామ ప్రజలు అందరు కలిసి ధైర్యం చెప్పారు.

## నిధి గ్రాఫిక్స్ ఆఫీసులో
## ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి నవంబరు 09:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిధి గ్రాఫిక్స్ ఫ్లెక్స్ ప్రింటింగ్ నందు దావుల గణేష్ పటేల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి కార్పొరేటర్లు బచ్చరాజు వీరమల్ల సత్యనారాయణ సీనియర్ నాయకులు పాశం రాజు బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసర్ల బీరప్ప ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ధనలక్ష్మి ఫ్లెక్స్ గుండు నరసింహ యూత్ నాయకులు కొల్తురి సాయి సాయి రెడ్డి ఇష్తకర్ హరీష్ డిజైనర్లు శ్రీనాథ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్దికంగా ఆర్య వైశ్య
## పేదలకు అండగా ఉండి చేయూత నివ్వాలి



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబరు 09:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్య వైశ్యుల్లో పేదలు ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకొని చేయూత నివ్వాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు. గో సేవా సంరక్షణ కమిటీ చైర్మన్ కొమురవెల్లి దేవేందర్ గుప్తా కోరారు..నూతనంగా ఏర్పడిన కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు వైశ్య కార్పొరేషన్ ద్వారా మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు యువత కు రాయితీ పై రుణాలు ఇప్పించాలని అయన అభ్యర్థించారు

## ఓటరు నమోదు కార్యక్రమం లో పోలింగ్ బూత్
## నెంబర్ 2 ను సందర్శించిన డిప్యూటీ కలెక్టర్
## చంద్రకళ



**షణ్ముఖ వెలుగు కేతన పల్లి మున్సిపాలిటీ ప్రతినిధి నవంబరు 09:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా వార్డు నెంబర్ 9 నందు ఓటర్ నమోదు స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా పోలింగ్ బూత్ నెంబర్ 2 పాత తిమ్మాపూర్ ను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ సందర్శించారు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ వెంట ఎమ్మార్వో సతీష్ సూపర్వైజర్ ప్రియ మాల బిఎల్ఓ సునీత తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని
## పరామర్శించిన బిసి సంక్షేమ సంఘం నాయకులు







**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 09:** ఖానా పురం మండలం బుధరావు పేటకు చెందిన అనంతుల రామయ్య గౌడ్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.కాగా విషయం తెలుసుకున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు మోకు దెబ్బ నాయకులు బాధిత స్వగృహంనందు రామయ్య గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నర్సంపేట పట్టణంలోని ద్వారకా పేట గ్రామానికి చెందిన కీశే.గోపగాని పెద్ద వెంకటేశ్వర్లు గౌడ్ ఇటీవల అనారోగ్యం తో స్వర్గస్తులయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ా ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఇంచార్జ్ సోల్తి సారయ్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ నీలారపు నరేందర్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగె మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం కృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమానికి బియ్యం నిత్యావసర సరుకులు అందజేత




**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 09:** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పల్ రావు పేట గ్రామానికి చెందిన 2009 బ్యాచ్ కీ చెందిన వరంగల్ ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ మడత సృజన పుట్టినరోజు సందర్భంగా మడత సృజన - శ్రీనివాస్ గౌడ్ దంపతులు ములుగు రోడ్డు హన్మకొండలో ఉన్న స్వయం కృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం లో ఉన్న వృద్ధులకు రైస్ బ్యాగ్ చాలెంజ్ - 135 లో భాగంగా 25 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మడత సృజన - శ్రీనివాస్ గౌడ్ యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్త కొండ అరుణ్ కుమార్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ కోలా రాజేష్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ అలువాల పృథ్వి ఉప్పరపల్లి రాజ్ కుమార్ మునిగాల రాంప్రసాద్ సృజన జ్యోతి భావన బిటుకూరి యాకయ్య పాలకుర్తి విష్ణు ఎస్ కె ముస్తఫా లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) ఊరటి రవికుమార్ యాద రవి కుమార్ చెలిమల్ల అశోక్ కుమార్ తూనం రాము సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ మోడెం రాజశేఖర్ గౌడ్ నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## వైఆర్ టీవీ జర్నలిస్టు రంజిత్ అక్రమ అరెస్టును ఖండించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 09:** నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి మండలం తొగరాయి గ్రామానికి చెందిన వైఆర్ టీవీ జర్నలిస్ట్ రంజిత్ అక్రమ అరెస్టు ను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఖండించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా మాట్లాడితే తప్పా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి అసభ్య పదజాలం వాడుతూ మాట్లాడుతున్నాడు.అలాంటి సీఎం మీద ఎలాంటి కేసులు పెట్టాలి ఏవిధంగా శిక్షించాలి అని అన్నారు. ప్రశ్నించే వారు అంటే రేవంత్ రెడ్డికి ఎందుకంత భయం అని అన్నారు. రాష్ట్రంలో ఎవరు ప్రశ్నించిన వాళ్లపై అక్రమ కేసులు పెడుతూ దాడులు చేస్తున్నారని విమర్శించారు. మీ పదకొండు నెలల పాలనలో ఎంతో మంది జర్నలిస్టుల పైన అక్రమ కేసులు నిత్య కృత్యం అయ్యాయని విమర్శించారు. ముఖ్యమంత్రి చేసే దద్దమ్మ పనులను నిలదీసినందుకే రంజిత్ ను నిర్బంధించారన్నారు .వెంటనే రంజిత్ ను విడుదల చేయాలి అక్రమ కేసులను ఎత్తివేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

## ప్రియున్ని మర్చిపోలేక ప్రియురాలి ఆత్మహత్య



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 09:** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరిపిరాల దుర్గ శ్రీదేవి భర్త వంశి క్రిష్ణ (25) వృత్తి గృహిణి, దుర్గా శ్రీదేవికి పదవ నెల 16 న వంశీకృష్ణ తో వివాహం జరిగినప్పటి నుండి ఎం ఎన్ రెడ్డి నగర్ లోని డీకే రెసిడెన్సీ 203-ప్లాట్ లో నివాసం ఉంటున్నారు. మృతురాలికి పెళ్లికి ముందు లవ్ ఎఫైర్ ఉండడం తో అతన్ని మర్చిపోలేక నిన్న సాయంత్రం సమయం లో 5 వ అంతస్తు పై నుండి క్రిందికి దూకిందని వెంటనే హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం తీసుకుని వెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 9 గంటలకు సమయంలో మరణించింది. మృతురాలి తల్లి రామలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్రిస్మస్ సెలబ్రేషన్స్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కోఆర్డినేటర్ గా కల్లోజి రవికుమార్






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 09:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ పరిధిలోని కల్లోజి రవికుమార్ ను కుత్బుల్లాపూర్ కో ఆర్డినేటర్ గా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే క్రిస్మస్ సెలబ్రేషన్స్ కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి కోఆర్డినేటర్ గా కల్లోజీ రవి కుమార్ ని నియమించిన తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ నియమించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ యొక్క బాధ్యత ఇచ్చిన చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పొదుపులతోనే సాధ్యం

గద్దల జాన్ ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి నవంబరు 09:** ఆర్థిక అక్షరాస్యత సాధించాలంటే పొదుపులతోనే సాధ్యమని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో మహిళలకు, రైతులకు పొదుపు సంఘాల ఏర్పాటు పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా తను మాట్లాడుతూ వయసు, లింగ బేధం లేకుండా రైతులు మహిళలు కార్మికులు కూలీలు తదితర రంగాల్లో ఉన్నవారందరూ పొదుపు చేసుకొని సంఘాలుగా ఏర్పడి ధీమాగా ఉండాలని కోరారు. ప్రస్తుత కాలంలో నిరుపేద పేద మధ్యతరగతి కుటుంబాల్లో కనీస అవసరాలకు అనుగుణంగా ఉండాలంటే పొదుపు ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవాసమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు దంతాల పల్లి మండల కో ఆర్డినేటర్ మద్దిరాల అఖిల్ అబ్బాయి పాలెం గ్రామ కో ఆర్డినేటర్ జినక సువార్త తానంచర్ల కో ఆర్డినేటర్ సీత వీరభద్రం, రాంపురం కో ఆర్డినేటర్ బందు పరశురాములు గాలి వారి గూడెం కో ఆర్డినేటర్ ఈదుల మహేశ్వరి గిరి పురం కో ఆర్డినేటర్ పెద్ద బోయిన కుమారస్వామి బురహాన్ పురం కో ఆర్డినేటర్ గుగ్గిల గంగా భవాని, ఎల్లంపేట కో ఆర్డినేటర్ ఆలేటి వంశీ గాలి వారి గూడెం మాజీ సర్పంచ్ ఏడెల్లి రాములు అబ్బాయి పాలెం గ్రామస్థులు జినక కృష్ణమూర్తి జే రామన్న, జినక సోమక్క జిన్న మైసయ్య, ఎర్ర వెంకన్న, జంపయ్య మేస్త్రి వెంకయ్య పోలేపంగు ఎల్లయ్య పడిశాల పద్మ ఈదురు ప్రభాకర్ బిరోల్ వెంకటమ్మ తదితర మహిళలు, రైతులు పాల్గొన్నారు

## నేడే శ్రీవారి దర్శనానికి

# రోడ్డు మార్గంలో సీఎం రేవంత్ రెడ్డి రాక

కురుమూర్తి స్వామి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలి

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 09:** నేడే శ్రీ కురుమూర్తి స్వామి వారి దేవస్థానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా జాతర లో జరుగుతున్న ఏర్పాట్లను సంబంధిత అధికారులతో చర్చించి,సీఎం రాక సందర్భంగా రూట్ మ్యాప్ భద్రతా ఏర్పాట్లపై డిఐజి తో చర్చించారు హెలిప్యాడ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల సిఎం రేవంత్ రెడ్డి రోడ్డు మార్గంలో వస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ కురుమూర్తి స్వామి దర్శనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఉదయం 10:00 గంటలకు విచ్చేసి ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి మరియు దేవాలయానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి అనంతరం స్వామి వారిని దర్శించుకుంటారు సీఎం రాక సందర్భంగా ఎలాంటి ఆంక్షలు లేవని భక్తులు యధావిధిగా స్వామి వారిని దర్శించుకోవచ్చని దుకాణాలు అన్ని తెరిచే ఉంటాయని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. సీఎం విచ్చేస్తున్న సందర్భంగా పాలమూరు జిల్లా ప్రజానీకం కురుమూర్తి స్వామి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నోరూరించే కాల్చిన శియ్యాల చీకులు

మసాలాలు దట్టించి తునుకల శీకులు నిప్పులపై కాల్చుడే

కాల్చిన మటన్ ఘుమఘుమలు..రా..రమ్మంటూ పిలుపు

- మీరు నాన్ వెజ్ లవర్స్ అయితే...మటన్ రుచి చూడాల్సిందే!

- నాన్ వెజ్ ప్రియులకు కురుమూర్తి జాతర ఓ వరం



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 09:** కురుమూర్తి స్వామి దర్శనం కోసం వచ్చేది కొందరైతే.. అక్కడ మాత్రమే లభించే కాల్చిన మాంసాన్ని తినేందుకు వచ్చేవాళ్లు మరికొందరు. జాతర కొచ్చి కాల్చిన మాంసం..కాస్తయినా రుచి చూడకుండా వెళ్లరు.మరి అంతగా నోరూరించే ఆ కాల్చిన మాంసం విశేషాలేమిటో మనమూ తెలుసుకుందామా..ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మా పురంలో కురుమూర్తి జాతర ఏటా దీపావళి మొదలుకొని 40 రోజుల పాటు కొనసాగుతుంది.కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం కురుమూర్తి స్వామివారిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు.కొందరైతే జాతర సమయంలో మాత్రమే దొరికే కాల్చిన మాంసాన్ని తినడానికే వస్తుంటారు. జాతరకు వచ్చి మాంసాన్ని రుచి చూడకుండా వెళ్లరు. వాస్తవానికి జాతరకు, కాల్చిన మాంసానికి ఎలాంటి సంబంధం లేదు.కానీ, ఐదారు దశాబ్దాలుగా జాతరకు కాస్త దూరంలో కాల్చిన మాంసాన్ని అమ్మడం అలవాటుగా వస్తోంది. కురుమూర్తి జాతరలో కాల్చిన మాంసానికి ఎంతటి ప్రాధాన్యం ఉందంటే ...తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోనూ ఈ జాతర ఎంతో పేరుగాంచింది.ఈ ప్రాంతాల నుంచి కేవలం దాన్ని తినేందుకు వచ్చే వాళ్లే వేలల్లో ఉంటారు.నోరూరించే కాల్చిన శియ్యల చీకుల గొర్రె, మేక, కోడి మాంసం అంతటా దొరుకుతుంది. అన్నిరోజుల్లోనూ లభ్యమవుతుంది. కానీ, ఇక్కడ..జాతర సమయంలో దొరికే కాల్చిన మాంసం రుచి మాత్రం అదరహో అనిపిస్తుంది.ప్రత్యేకమైన మసాలాలు దట్టించి మాంసాన్ని నిప్పులపై కాలుస్తారు. 45 రకాల ప్రత్యేక దినుసులతో జాతరకు 2 నెలలకు ముందే మసాలాలు తయారు చేసి పెట్టుకుంటారు. వాటి తయారు రహస్యం మాత్రం స్థానికులకే తెలుసు.ఆ మసాలా లే చికెన్,మటన్ చీకుల అసలు ప్రత్యేకత. కేవలం కాల్చిన మాంసం విక్రయాల ద్వారా నిత్యం లక్షల్లో వ్యాపారం సాగుతుంది. రుచి మాత్రం సూపర్ ఉంటుంది.దర్శనం అయ్యాక వచ్చి తింటాం. మాకు చాలా నచ్చింది అంటారు భక్తులు.నాన్ వెజ్ ప్రియులకు కురుమూర్తి జాతర ఓ వరం లా మారింది.జాతర ప్రాంగణం కిటకిటలాడుతుంటుంది. మనం ఏదైన ఆలయానికి, లేదా జాతరకు వెళ్లామంటే ముందుగా దర్శనమిచ్చేది ..కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి, పూలు..ఇక ఆలయానికి వెళ్లే ముందు అక్కడి చిరు వ్యాపారులు పూజా సామాగ్రి కొనాలని రండి రండి అంటూ పిలవడం కనిపిస్తుంది.కానీ జాతరకు వెళ్తే మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంటుంది.కురుమూర్తి రాయుడి దర్శనం అయ్యాక.. కిందకు దిగివచ్చే భక్తులకు కాల్చిన మటన్ ఘుమఘుమలు.. రా... రమ్మంటూ పిలుస్తాయి. భక్తులను మాంసం విక్రయదారులు పిలవడం ఇక్కడ దర్శనమిస్తుంది.కురుమూర్తి జాతరలో రానురాను కాల్చిన మటన్ ఫేమస్ గా మారిపోయింది.కాల్చిన మటన్ తినేందుకు హైదరాబాద్, కర్ణాటక నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు.తెలంగాణాలోనే అత్యంత పురాతనమైన ఆలయాల్లో ఈ కురుమూర్తి రాయ ఆలయం ఒకటి. సమ్మక్క.. సారలక్క తరహాలో ఎక్కవ రోజులు జరిగే జాతర కూడా కురుమూర్తి జాతర దాదాపు 800 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయం 1350 లో నిర్మించినట్టు పురాణం తెలుస్తుంది.

## సెయింట్ ఆన్స్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ ను సందర్శించిన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి

- పిల్లలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం అతి ముఖ్యం



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి నవంబరు 06:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని సెయింట్ ఆన్స్ స్కూల్లో ప్రిన్సిపాల్ టీ నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లను సందర్శించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మా రెడ్డి మాట్లాడుతూ ఎదిగే పిల్లలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమైనది అని ఆహార పదార్థాల పైన ఆహార అలవాట్ల పైన సంపూర్ణ అవగాహన ఉండాలని స్కూల్ యాజమాన్యం ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని విద్యతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి నప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని సింగిరెడ్డి పద్మా రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రజాస్వామిక

# విప్లవానికి మార్గదర్శకుడు చంద్ర పుల్లారెడ్డి

**...న్యూడెమోక్రసీ**




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 09:** ప్రజా యుద్ధ పంథాను సమున్నతంగా నిలబెట్టిన చంద్ర పుల్లారెడ్డి నూతన ప్రజాస్వామిక విప్లవానికి మార్గదర్శకుడని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఇరు పార్టీల జిల్లా కార్యదర్శులు ఆర్ జనార్ధన్ మామిడాల బిక్షపతి లు అన్నారు. శనివారం చంద్ర పుల్లారెడ్డి 40 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆలేరు లో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆర్ జనార్ధన్ మామిడాల బిక్షపతి లు మాట్లాడుతూ దున్నే వారికే భూమి నినాదం నేటికీ కీలకమే నని విప్లవోద్యమం లో ప్రతి ఘటన పోరాటం ప్రధానాంశం అని చెప్పారు. సీపీఐ ఎంఎల్ కేంద్ర ప్రధాన కార్యదర్శి గా చంద్ర పుల్లారెడ్డి దీర్ఘ కాలిక ప్రజా యుద్ధ పంథాను సమున్నతంగా నిలబెట్టాడని ఆ పంథాలో మరింత బాధ్యతాయుతంగా దృఢంగా ముందుకు సాగాల్సిన తరుణం ఎంతైనా ఉందని పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాదం హిందూత్వం కాషాయీకరణ ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే మతం అనే ఆలోచన ప్రజల విచ్ఛిన్నతకు ఐకమత్యాన్ని దెబ్బ తీసే విధంగా బిజెపి పార్టీ అనుసరిస్తోందని ఆరోపించారు. బీజేపీ రాజకీయ ప్రయోజనాలకై అంతిమంగా ఈ దేశాన్ని సామ్రాజ్యవాదులకు అమ్మి వేయడానికి దారి తీసే ప్రమాదం ఉందని అనుమానం వ్యక్తం చేస్తూ బిజెపిపై మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నప్పటికి మహిళలకు నెలకు ఇరువై ఐదు వందల రూపాయల పథకంతో పాటు ఎన్నికల్లో చేసిన ప్రధానమైన హామీలను అమలు చేయడాన్ని పక్కనబెట్టి హైడ్రా మూసీ ప్రక్షాళన పేరుతో అసలు విషయాల నుండి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పూను కుంటుందని ఆరోపించారు. హైడ్రా చర్యల వల్ల ముప్పై సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలను దౌర్జన్యంగా వెళ్లగొడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ ఏఐకేఎంఎస్ జిల్లా అద్యక్షులు కల్లెపు అడవయ్య చిరబోయిన రాజయ్య ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ గడ్డం నాగరాజు పీవైఎల్ జిల్లా అధ్యక్షులు మారజోడు సిద్దేశ్వర్ రాచకొండ ఉదయ్ సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ప్రజా సంఘాల నాయకులు మామిడాల సోమయ్య కర్రె పాండరి బాల్ రెడ్డి వగ్గు మల్లయ్య పిన్నపురెడ్డి రాఘవ రెడ్డి చిరబోయిన కొమురయ్య ఏనుగుల నరసమ్మ ఇక్కిరి శ్రీనివాస్ వంగాల మధుసూదన్ రెడ్డి చిరబోయిన బాలయ్య వంగాల నర్సింహారెడ్డి మోటే అంజయ్య మామిడాల బాలమల్లేష్ కుర్రి సత్యనారాయణ శికిలం వెంకటేష్ శికిలం కుమారస్వామి పంజాల మురళి కొంగర సాయిరాం ఏనుగుల ఎల్లయ్య ఏనుగుల ఉదయ్ గడ్డం యాదగిరి మామిడాల భాను చందర్ మామిడాల మధు గోవిందు పరమేష్ పుప్పాల సిద్దులు పుండరీకం బరిగే రాములు మారజోడు కుమార్ అయిల యాకయ్య గిరి రాంచందర్ బూష శ్రీశైలం కడకంచి అంజయ్య కడకంచి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాక్‌లోని క్వెట్టా రైల్వే స్టేషన్‌లో బాంబు పేలుడు..



పాకిస్థాన్‌లోని క్వెట్టా రైల్వే స్టేషన్ శనివారం బాంబు పేలుడుతో దద్దరిల్లింది. పెషావర్ వెళ్లేందుకు ప్లాట్‌ఫాంపై రైలు సిద్ధంగా ఉన్న సమయంలో ఈ ఘటన జరిగింది. పేలుడులో 20 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు తీవ్రతకు మృతదేహాలు ఎగిరిపడ్డాయి. ఇది ఆత్మాహుతి దాడిలా అనిపిస్తోందని, అయితే నిర్ధారించాల్సి ఉందని క్వెట్టా సీనియర్ ఎస్పీ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతున్నట్టు చెప్పారు. బాంబు పేలిన సమయంలో ప్లాట్‌ఫాంపై దాదాపు 100 మంది ఉన్నట్టు ఎస్సెస్పీ తెలిపారు. క్వెట్టా నుంచి రావల్పిండి వెళ్లేందుకు ప్రయాణికులు ప్లాట్‌ఫాంపై వేచి ఉన్న సమయంలో ఈ ఘటన జరిగినట్టు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. పాకిస్థాన్‌లో అత్యంత పేద ప్రావిన్స్ అయిన బలూచిస్థాన్ వేర్పాటువాదులకు అడ్డాగా మారింది. అక్కడి ఉగ్రవాద సంస్థ బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) గతంలోనూ పలుమార్లు దాడులకు పాల్పడింది. పాక్ ఆర్మీ, ఇతర ప్రావిన్సుల్లోని పాకిస్థానీలపై తరచూ దాడులు చేస్తూ ఉనికి చాటుకుంటోంది. ఈ ఏడాది ఆగస్టులో 39 మందిని దారుణంగా హత్య చేసింది. ఇటీవలి కాలంలో ఇదే అతిపెద్ద దాడి.

## 86ఫిల్మ్ నగర్లో ఆక్రమణలను తొలగించినా హైడ్రా

**హైదరాబాద్ :** ఫిల్మ్ నగర్ లో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు శనివారం కూల్చివేసారు. ఫిలింనగర్ ప్రధాన రహదారి కలిసిన ఫిల్మ్ నగర్ రహదారి 9 కలిసిన చోట ఆక్రమించి నిర్మించిన కట్టడం పై హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేసారు. ఫిలింనగర్ లేఅవుట్ ను హైడ్రా అధికారులు పరిశీలించారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు జరిగినట్టు నిర్ధారించారు. అదే స్థలానికి అనుకుని వున్న యిల్లు ప్రహరీ కూడా ఆక్రమించి నిర్మించినట్టు నిర్ధారణ అయింది.

# సోషల్ మీడియాలో ఫేక్ ప్రొఫైల్స్

**ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన మధ్యప్రదేశ్ పోలీసులు**



భోపాల్ పోలీస్ కమిషనర్ పేరిట సోషల్ మీడియాలో ఫేక్ ప్రొఫైల్స్ సృష్టించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిని షకీల్ మహ్మద్, సునిల్ ప్రజాపత్ అని పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ ఫేస్‌బుక్ ఫేక్ ప్రొఫైల్స్ సృష్టిస్తున్నారు. వీరిని రాజస్థాన్ లోని అల్వార్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటకలోనూ ఒక జిల్లా ఎస్పీ పేరిట నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించినందుకు కర్ణాటక పోలీసులకు వీరిద్దరు 'వాంటెడ్' ఉన్నారు. వీరు సోషల్ మీడియాలో ఫేక్ ప్రొఫైల్స్ క్రియేట్ చేసిన సంగతి ఒక వ్యాపార వేత్త సైబర్ సెల్ పోలీసులకు ఫిర్యాదు చేస్తేనే తెలిసింది. భోపాల్ కు చెందిన 45 ఏండ్ల వ్యాపార వేత్త సైబర్ క్రైమ్ పోలీసులకు ఈ నెల ఐదో తేదీన ఫిర్యాదు చేశారు. భోపాల్ పోలీస్ కమిషనర్ హరి నారాయణ చారి మిశ్రా యూనిఫామ్‌తో కూడిన ఫోటో గల ఫేస్‌బుక్ ఖాతా నుంచి తనను రూ. 45 వేలకు మోసగించారని వ్యాపార వేత్త ఫిర్యాదు చేశారు. తన పాత ఆస్తిని విక్రయించమని భోపాల్ పోలీస్ కమిషనరేట్ నుంచి ఫోన్ కాల్ వచ్చిందని తెలిపారు. ఇందుకోసం తాను క్యూఆర్ కోడ్ ద్వారా రూ. 45 వేలు చెల్లించానని సదరు వ్యాపారవేత్త తెలిపారు. భోపాల్ సైబర్ క్రైమ్ పోలీసు విభాగం డీసీపీ అఖిల్ పటేల్ స్పందిస్తూ ఈ కేసు తదుపరి దర్యాప్తుపై నిందితులిద్దరిని కస్టడీ కోసం రిమాండ్ చేయాలని కోరతామన్నారు. వారి వద్ద నుంచి నాలుగు మొబైల్ ఫోన్లు, మూడు సిమ్ కార్డులు, రూ. 5000 నగదు జప్తు చేశామని పోలీసులు తెలిపారు.

# కలిసొచ్చే పార్టీలతో దోస్తీకి సిద్ధం



**చెన్నై:** రాష్ట్ర అసెంబ్లీకి 2026లో జరుగనున్న ఎన్నికల్లో భావసారూప్యత కలిగిన పార్టీలతో చేతులు కలిపేందుకు తమిళగ వెట్రి కళగం (టీవీకే) సిద్ధమైంది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత విజయ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అగ్రనటుడిగా రాణిస్తున్న విజయ్ ప్రారంభించిన టీవీకే తొలి మహానాడు ఇటీవల విల్లుపురం జిల్లా విక్రవాండిలో విజయవంతంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ మహానాడులో రాష్ట్రంలో అధికారంలో ఉన్న డీఎంకే, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలను విజయ్ తీవ్రంగా విమర్శించారు. దానికి ఈ రెండు పార్టీల నేతలు ఖండించారు. ఈ నేపథ్యంలో 2026లో రాష్ట్ర అసెంబ్లీకి జరుగబోయే ఎన్నికలకు అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే సహా అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఎన్నికలకు 15 నెలల గడువున్నప్పటికీ, కూటమిపై దృష్టి సారించిన పార్టీలు ప్రజాదరణ పొందిన పార్టీలతో పొత్తు కుదుర్చుకొనే ప్రయత్నాల్లో దిగాయి. పార్టీ తొలి మహానాడులో ప్రసంగించిన విజయ్.. అసెంబ్లీ ఎన్నికల్లో తమ నాయకత్వాన్ని అంగీకరించే పార్టీలతో దోస్తీ కడతానని వెల్లడించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా అధికారంలో కూడా మిత్రపక్షాలకు భాగస్వామ్యం కల్పిస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో విజయ్‌తో పొత్తు కుదుర్చుకొనేందుకు కొన్ని పార్టీలు నిర్ణయం తీసుకున్నప్పటికీ, దీనిపై బహిరంగ ప్రకటన చేయలేదు. ఇదిలా ఉండగా, టీవీకే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర పార్టీల నాయకత్వం కింద పనిచేసేందుకు ఇష్టపడదని, తమ సిద్ధాంతాలకు కట్టుబడి తమ నాయకత్వాన్ని అంగీకరించే పార్టీలతోనే విజయ్ పొత్తు కుదుర్చుకుంటారని టీవీకే సీనియర్లు చెబుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అంతా అవినీతి మయం

**అకోలా :** ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం (కాంగ్రెస్ పాలిత) కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు.తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయి' అని మోడీ ఆరోపించారు. (మహారాష్ట్రలోని అధికార కూటమి) మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు.మధ్య ప్రదేశ్‌లోని మ్హౌలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢిల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోడీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోడీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ ప్లాన్ అని, అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' (మనం ఐక్యమైతే భద్రంతా ఉంటాం) అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం

## పలువురిచే పాశికంటి శ్రీనివాస్ కు సన్మానం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన పాశికంటి శ్రీనివాస్ తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా శనివారం మాజీ వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొరిగాడి వెంకటేష్ గౌడ్ దాసి సంతోష్ నేత పంతం కృష్ణ పత్తి వెంకటేష్ బోడపట్ల రాజశేఖర్ బోడపట్ల సిద్దులు నరా నవీన్ కేంగార్ల సాయి మణి తదితరులు పాల్గొన్నారు.

## అగ్రరాజ్యాల సరసన భారత్ ఉండాలి

**న్యూఢిల్లీ :** భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఇతర దేశాల కంటే వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ అగ్రరాజ్యాల జాబితాలో చేర్చడానికి భారతదేశం పూర్తిగా అర్హుడని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. రష్యాలోని సోచి నగరంలో వాల్డై డిస్కషన్ క్లబ్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే రష్యా అన్ని రంగాల్లో భారత్‌తో సంబంధాలను పటిష్టం చేసుకుంటోందని, ఇరు దేశాల మధ్య సంబంధాలపై ఒకరికొకరు లోతైన బంధం ఉందని పుతిన్ అన్నారు. 1.5 బిలియన్ల జనాభాతో, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్. ప్రాచీన సంస్కృతి, భవిష్యత్తు అభివృద్ధికి అపారమైన సామర్థ్యం ఉన్న భారతదేశాన్ని నిస్సందేహంగా అగ్రరాజ్యాల జాబితాలో చేర్చాలని పుతిన్ అభిప్రాయపడ్డారు.భారత్‌ను గొప్ప దేశంగా అభివర్ణించిన పుతిన్.. రష్యా అన్ని రంగాల్లో భారత్‌తో సహకారాన్ని పెంచుకుంటుందని, దీంతో ఇరు దేశాల మధ్య విశ్వాస వాతావరణం నెలకొంటోందని అన్నారు. భారతదేశ జనాభాకు సంబంధించి, భారతదేశం 1.5 బిలియన్ల జనాభాతో మరియు ప్రతి సంవత్సరం 1 కోటి జనాభాతో ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా ఉందని ఆయన అన్నారు. భారతదేశ ఆర్థిక పురోగతిపై, ఈ రంగంలో భారతదేశం ప్రపంచానికి ముందుందని అన్నారు.భారత్, రష్యాల మధ్య సంబంధాలపై స్పందించిన పుతిన్.. మన సంబంధాలు ఏ దిశలో, ఏ వేగంతో పెరుగుతాయనేది పూర్తిగా వాస్తవికతపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. తమ సహకారం ప్రతి సంవత్సరం అనేక రెట్లు పెరుగుతోంది. ఇరుదేశాల మధ్య రక్షణ సహకారాన్ని పుతిన్ ప్రస్తావిస్తూ.. దీన్ని బట్టి రెండు దేశాల మధ్య సంబంధాలు ఎంత దృఢంగా ఉన్నాయో అంచనా వేయవచ్చని అన్నారు.భారత సైన్యంలో అనేక రకాల రష్యా ఆయుధాలు వాడుతున్నారని, దీన్ని బట్టి ఇరు దేశాల సంబంధాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునని పుతిన్ అన్నారు. రష్యా భారత్‌కు ఆయుధాలను విక్రయించడమే కాకుండా సాంకేతిక సహకారాన్ని కూడా అందిస్తుంది. దీని వల్ల భారత్ సైనిక సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణిని ఉదాహరణగా చెబుతూ.. భారత్, రష్యాలు సంయుక్తంగా దీన్ని రూపొందించాయని చెప్పారు. బ్రహ్మోస్ క్షిపణిని వాయు, సముద్రం, భూమి అనే మూడు రకాల వాతావరణాల్లో వినియోగించేలా రూపొందించామని చెప్పారు. భారత్‌తో కలిసి ఈ ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని పుతిన్ చెప్పారు.రెండు దేశాల ఉమ్మడి ప్రాజెక్టుల వల్ల మరే ఇతర దేశానికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని రష్యా అధ్యక్షుడు అన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రాజెక్టులపై ఇరు దేశాలు పనిచేస్తాయని, ఇది తమ మధ్య విశ్వాసం మరియు సహకారాన్ని మరింత పెంపొందిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పుతిన్ భారత్-చైనా సంబంధాలపై కూడా మాట్లాడుతూ రెండు దేశాల మధ్య కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, అయితే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

## పితృస్వామ్యమే అడ్డుపడితే ఇందిరాగాంధీ ప్రధాని ఎలా కాగలిగారు?

మన దేశంలో మహిళలు ఎదగకుండా పితృస్వామ్య వ్యవస్థ అడ్డుపడిందే నిజమైతే ఇందిరాగాంధీ ప్రధాని ఎలా కాగలిగారని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. బెంగళూరులో సీఎంఎస్ బిజినెస్ స్కూల్ విద్యార్థులతో జరిగిన సమావేశంలో మహిళా సాధికారత, పితృస్వామ్యంపై ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థి మహిళా సాధికారత గురించి ప్రశ్నించారు. దీనిపై నిర్మలా సీతారామన్ మాట్లాడు తూ... పితృస్వామ్యం అనేది వామపక్షాలు కనిపెట్టిన భావన అన్నారు. అద్భుతమైన పడికట్టు పదాలకు మోసపోవద్దని... లాజికల్‌గా ఉండాలన్నారు. పితృస్వామ్యం మీ కలలను సాధించకుండా నిలువరించదన్నారు. అదే సమయంలో మహిళలకు తగిన సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత, అవశ్యకత ఉందని అంగీకరించారు. మోదీ ప్రభుత్వం ఆవిష్కరణలు చేసే వారికి ప్రోత్సాహాన్ని ఇస్తోందన్నారు.

## కోడలును టీవీ చూడనీయక పోవడం క్రూరత్వం కాదు: కోర్టు

ముంబై: అత్తింటి వారు కోడలును టీవీ చూడనీయకపోవడం, కార్పెట్‌పై పడుకోమనడం, పొరుగు వారిని కలవనీయకపోవడం వంటివి క్రూరత్వం కాదని కోర్టు పేర్కొంది. భర్త, అతడి కుటుంబ సభ్యులకు దిగువ కోర్టు విధించిన శిక్షలను కొట్టివేసింది. మహారాష్ట్రకు చెందిన ఒక మహిళ అత్తింటి వారిపై ఆరోపణలతో భర్తను వీడి పుట్టింటికి చేరింది. 2002 మే 1న ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. కాగా, ఆ మహిళను భర్త, అత్తమామలు వేధించారని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. టీవీ చూడనీయలేదని, గుడికి వెళ్లనీయలేదని, పొరుగు వారిని కలవనీయలేదని, కార్పెట్‌పై పడుకోబెట్టారని, తెల్లవారుజామున 1.30 గంటకు సరఫరా అయ్యే మంచి నీరు తెప్పించారంటూ పలు ఆరోపణలు చేశారు. ఈ వేధింపులు భరించలేని ఆమె ఆత్మహత్య చేసుకుని చనిపోయిందంటూ ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన ట్రయిల్ కోర్టు ఆ మహిళ భర్త, అతడి కుటుంబ సభ్యులకు జైలు శిక్ష విధించింది. అయితే ట్రయిల్ కోర్టు తీర్పును బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్‌లో వారు సవాల్ చేశారు. జస్టిస్ అభయ్ ఎస్ వాఘ్వాసే నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ధర్మాసనం వారి పిటిషన్‌పై విచారణ జరిపింది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 498%ూ% ప్రకారం క్రూరత్వ నేరం కింద ఆరోపించిన ఈ చర్యలు తీవ్రమైనవిగా పరిగణించలేమని కోర్టు తెలిపింది. ఇంటి వ్యవహారాలకు సంబంధించిన ఇవి శారీరక, మానసిక క్రూరత్వం కిందకు రావని పేర్కొంది. మరోవైపు మహిళ ఆత్మహత్యకు రెండు నెలల ముందు భర్త, అత్తింటి వారితో ఆమెకు ఎలాంటి మాటలు, రాత పూర్వకంగా కమ్యూనికేషన్ వంటివి లేవని కోర్టు గుర్తు చేసింది. దీంతో వారి క్రూరత్వం వల్లనే ఆమె ఆత్మహత్య చేసుకున్నదన్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంది. ఈ నేపథ్యంలో భర్త, అతడి కుటుంబ సభ్యులకు దిగువ కోర్టు విధించిన శిక్షలను బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ కొట్టివేసింది.

## ఆ టార్చర్ భరించలేక ఉగ్రవాదిలా మారాలనుకున్నా : నేషనల్ కాన్ఫరెన్స్ ఎమ్మెల్యే

ఆర్మీ అధికారి చిత్రహింసల వల్ల తాను ఉగ్రవాదిలా మారాలనుకున్నానని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఎమ్మెల్యే కైసర్ జంషేద్ లోన్ చెప్పారు. అయితే ఒక సీనియర్ అధికారి మాటల ద్వారా తనకు వ్యవస్థపై నమ్మకం కలిగిందని అన్నారు. జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శుక్రవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైసర్ జంషేద్ లోన్ సభలో మాట్లాడారు. చిన్నప్పుడు తాను నివసించే ప్రాంతంలో జరిగిన ఓ ఉగ్రవాదుల దాడి గురించి తనతో సహా 32 మంది యువకులను ఆర్మీ అధికారి ప్రశ్నించారని లోన్ తెలిపారు. టెర్రరిస్టుల్లో చేరిన యువకుడు తెలుసా..? అని ఆ అధికారి తనను అడిగితే తెలుసని తాను చెప్పానని,


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com